## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా : హాలియా, హజారిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు సోమవారం ఉదయం 08 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 132/కేవీ ఈహెచ్‌టీ హాలియా సబ్‌స్టేషన్ నుంచి 33కేవీ హాలియా ఫీడర్ పరిధిలోని లైన్లకు తగులుతున్న చెట్టు కొమ్మల తొలగింపు ఉన్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

### సీఎం కప్ క్రీడా స్థలం మార్పు

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే సీఎం కప్ క్రీడా స్థలాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మార్చినట్లు ఎంపీడీఓ కార్యాలయ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 8గంటల వరకు హాజరు కావాలని సూచించారు.

### బీఆర్ఎస్‌కు మాజీ సర్పంచ్ రాజీనామా

నిడమనూరు : మండలంలోని శాఖాపురం మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల మండల ఫోరం మాజీ అధ్యక్షుడు చేకూరి వంశీ చరణ్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. చేకూరి వంశీ చరణ్ మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి హనమంతరావు చిన్న కుమారుడు, మిర్యాలగూడ అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్ భాస్కర్‌రావుకు సమీప బంధువు కావడం గమనార్హం. వ్యక్తి గత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వంశీ చరణ్ తెలిపారు.

### మహిళలకు చీరల పంపిణీ



చీరలు అందజేస్తున్న యోగా గురువు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఆదివారం మాతృ దినోత్సవం సందర్భంగా యోగా సెంటర్ ఆధ్వర్యంలో యోగా నిర్వాహకులు, గురూజీ లక్ష్మయ్య ఆధ్వర్యంలో మహిళలకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సాదకులు నర్సయ్య, ప్రభాకర్, శంకర్, నలిని, శ్రీను, నారాయణరావు, గోవర్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, సత్యం పాల్గొన్నారు.

### గంగమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు

నిడమనూరు : మండల కేంద్రంలో గంగమ్మ తల్లి జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21 నుంచి గంగమ్మ తల్లి జాతరను నిర్వహించనున్నారు. 21న మంద గంప, 22న జాతర ఉంటుందని తెలిపారు. పెద్ద గొల్లగా మన్నెం శంకర్‌యాదవ్, పూజారి సైదయ్య యాదవ్, బొల్లం రవి యాదవ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు పిల్లి రాజు యాదవ్ తెలిపారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2010–13 బ్యాచ్‌కు చెందిన బీకాం కంప్యూటర్స్ విద్యార్థులు కళాశాలలో కలుసుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దయాకర్, శంకర్, విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.

### స్నేహితురాలికి చేయూత



నగదు అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆర్థిక చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ 1998–99 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పల్లెమోని నిర్మల కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. దీంతో ఆమెతోపాటు కలిసి చదువుకున్న వారు రూ.36,500 నగదు సేకరించి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చంద్రకాంత్, నరేష్, శివకుమార్, నర్సింహ, కన్నయ్య పాల్గొన్నారు.

# హరితహారానికి సన్నద్ధం

- మున్సిపాలిటీలో 2.50లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక
- నర్సరీల్లో పండ్లు, పూల మొక్కల పెంపకం
- ప్రస్తుతం మొక్కలు ఎండిపోకుండా షేడ్ నెట్స్ ఏర్పాటు



నర్సరీలో పెరుగుతున్న మొక్కలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో 2023–2024 సంవత్సరానికి గాను తొమ్మిదవ విడత చేపట్టనున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా 48 వార్డులు, ప్రధాన రహదారులలో నర్సరీల ద్వారా వివిధ రకాల మొక్కలను నాటడంతో పాటు పంపిణీ చేసేందుకు రెండున్నర లక్షల వరకు మున్సిపల్ అధికారులు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రెండు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ఇప్పటికే ప్రారంభించారు. వేసవి నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా ప్రజలకు అవసరమైన పూలు, పండ్ల మొక్కలతో పాటు రోడ్లు, కార్యాలయాల్లో నాటేందుకు అధికారులు నీడనిచ్చే మొక్కను పెంచనున్నారు.

**జూన్ నుంచి నాటేందుకు..**

వర్షకాలం ప్రారంభమైన వెంటనే తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమం కింద మొక్కలను నాటనున్నారు. ఒకటి, రెండు వర్షాలు పడిన తరువాత అవసరమైన చోట పూల మొక్కలను నాటాలని అధికారులు నిర్ణయించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మున్సిపాలిటీలో రెండు నర్సరీలను ఏర్పాటు చేయగా మరో రెండు నర్సరీలు డెవలప్‌మెంట్‌లో ఉన్నాయి. వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని ఒక వైపు మున్సిపల్ శాఖ అధికారులకు ఇప్పటికే అదేశాలు జారీ చేశారు. ఏప్రిల్‌లోనే కొంత వరకు వర్షాలు పడటంతో మొక్కలు కొంత వరకు బాగానే ఉన్నాయి. ఎండల నుంచి రక్షణ కోసం నర్సరీలలో అధికారులు షేడ్ నెట్స్ (పందిళ్లను )ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా మొక్కలకు నీళ్ల పట్టడం, కలుపులు తీయడం వంటి పనులపై ప్రత్యేక దృష్టిని సారించారు.

**2.50లక్షల మొక్కలు లక్ష్యం**

ఈ ఏడాది హరితహారం కింద రెండున్నర లక్షల మొక్కలను నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో నర్సరీలలో సుమారు రెండు లక్షలకు పైగా మొక్కలను పెంచుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ స్థలాలు, పాఠశాలల అవరణలతో పాటు రోడ్లకు ఇరువైపులా పరిసరాలు వంటి వాటిపై మొక్కలను నిర్ణయించిన మేరకు నాటేందుకు అధికారులు సిద్ధమవతున్నారు. అవుతున్నారు. అదే విధంగా ప్రజలు ఇళ్లల్లో పెంచుకునే విధంగా పూలు, పండ్ల మొక్కలు అందించనున్నారు. ప్రస్తుతం నర్సరీలలో మొక్కలు భారీగానే పెరుగుతున్నాయి. 20శాతం ఖాళీ బ్యాగుల్లో పెంచుతున్నారు.

**మొక్కలు సిద్ధం చేస్తున్నాం**



హరితహారం కింద పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, బోటింగ్ పార్క్ వద్ద గల నర్సరీల్లో మొక్కలను పెంచుతున్నాం. మరో రెండు నర్సరీలు డెవలప్‌మెంట్‌లో ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే మొక్కలను నాటేందుకు సిద్ధం చేస్తున్నాం. ఈ సంవత్సరం మున్సిపాలిటీలో రెండున్నర లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవి దృష్ట్యా నర్సరీల్లో గ్రీన్ మ్యాట్లు వేస్తున్నారు.

–రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

# వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన



హోమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

త్రిపురారం : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డు సమీపంలో వెలసి ఉన్న శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అల్లవరపు దీక్షిత అవధాని ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కార్యక్రమానికి బె బెజ్జికల్, తుంగపాడు, సత్యనారాయణ పురం, బాబుసాయిపేట, నీలాయి గూడెం ముకుందాపురం గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకుని యజ్ఞశాలలో పూజారులు సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయానికి వచ్చిన సుమారు 3 వేల మంది భక్తులకు త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, ఆలయ నిర్వాహకులు ఎల్లయ్య, భరత్ రెడ్డి, అనంత రెడ్డి, అనుముల నర్సిరెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, కొటి రెడ్డి భక్తులు తధితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిజాయితీని చాటుకున్న లక్ష్మీనారాయణ

మిర్యాలగూడ టౌన్ : విధుల్లో నిజాయితీని చాటుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ అని పోస్టల్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో మిర్యాలగూడ హెడ్ పోస్టు మాస్టర్ గోపిశెట్టి లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఆయన నిజాయితీని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు బి. ప్రతాఫ్‌సింగ్, కేఆర్ ఎం శర్మ, సందిప్, సైదిరెడ్డి, సుధాకర్, రాము, సత్యం, బిక్షం, శ్రీనివాస్, రామయ్య, మట్టారెడ్డి, గణేష్, శౌరయ్య, ఎగ్జిక్యూటీవ్ గోపిచంద్, రాంబాబు, రాజగోపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# అలేఖ్యకు బాసటగా నిలుస్తాం

- సాక్షి కథనానికి స్పందించిన దాతలు
- ఉన్నత చదువులకు సహకారం అందిస్తామని హామీ

నిడమనూరు : తండ్రి, తల్లిని కోల్పోయి.. పదో తరగతి పరీక్షలో సత్తా చాటిన కట్టెబోయిన అలేఖ్య గురించి తెలుసుకున్న పలువురు తన చదువులకు బాసటగా నిలుస్తామని పేర్కొంటునారు. నిడమనూరు ఆదర్శ పాఠశాలలో పదో తరగతిలో కట్టెబోయిన అలేఖ్య 9.8 జీపీఏ సాధించింది. బాల్యంలో అడ్డంకులను అదిగమించి 9.8 జీపీఏ సాధించింది. ×పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని₹ అనే శీర్షికన సాక్షిలో ఈనెల 12న కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన యూ ఫర్‌న నీడ్స్ సంస్థ ఫౌండర్ నీరజ అలేఖ్య చదువుకు పూర్తిగా సహకరిస్తామని, తమ వద్ద ఉంచుకుని చదివిస్తామని ముందుకొచ్చారు. జేసీ స్థాయి అధికారి హోదాలో పనిచేస్తున్న శ్రీనివాస్ దంపతులు సైతం విషయం తెలుసుకుని, అలేఖ్యతో మాట్లాడిపై చదువులకు తమ సహకారం ఉంటుందని వివరించారు. అలేఖ్య తల్లికి కేన్సర్ అని తెలిసి తండ్రి వీరిని వదిలివేశాడు. తల్లిగారింటికి వచ్చిన తల్లీకూతుళ్లకు అక్కడ ఇబ్బంది ఎదురైంది. ఉన్న ఇల్లు తన తల్లి కూతురుకు ఎక్కడ ఇస్తుందోనని అలేఖ్య మేనమామ సైతం గొడవలు పడ్డాడు. ఆరో తరగతి నుంచి నిడమనూరులో ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో ఉంటూ ఆదర్శ పాఠశాలలో చేరింది. ఫిబ్రవరిలో అలేఖ్య తల్లి లక్ష్మమ్మమ్మ కేన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మృతిచెందింది. అలాంటి పరిస్థితిలో పదో తరగతి పరీక్షలు రాసి 9.8జీపీఏ సాధించింది. సెలువుల్లో హైదరాబాద్‌లోని ఒక వస్త్ర దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ఇంటర్ బైపీసీలో చేరి తర్వాత డాక్టర్ కావాలనేది అలేఖ్య ఆశయం. ఈ విషయాన్ని తెలుసుకున్న కొందరు ×తల్లి లేదు.. తండ్రి రాడు... అయితేనేం ... విజేతగా నిలిచింది₹, తల్లి లేదు... తండ్రి పట్టించుకోడు... ఎన్ని మార్కులు సాదించింధి అంటే అంటూ పెట్టిన కథనాలు వైరల్ చేస్తున్నారు.

# బాధితులకు ఆర్థిక సాయం అందజేత



మాడ్గులపల్లి : ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ మంగ యాదయ్య

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన కిన్నెర అరుణ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కిరణ్ వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక సర్పంచ్ మంగ యాదయ్య రూ.15వేల ఆర్థిక సాయం ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను గ్రామంలో ఎవరికి ఇబ్బందులు వచ్చినా తన వంతు ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గమిని నిరంజన్, రాచూరి యాదయ్య, వల్లపు దాస్ సోమయ్య, గురువయ్య, ఏసు, కిన్నెర కాశమ్మ, ఖలీల్, షేక్ ఉస్మాన్, ఎన్.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : నగదు అందజేస్తున్న సురేశ్, తదితరులు

**ఆడబిడ్డ వివాహానికి సహకారం**

కొండమల్లేపల్లి : మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన జంగాల దేవులమ్మ కుమార్తె కోటేశ్వరి వివాహం ఆదివారం జరిగింది. వివాహ ఖర్చుల నిమిత్తం గ్రామ ఉప సర్పంచ్, మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్ ఆప్తులు, బంధువులు, ప్రజా నాయకులు, మాల మహానాడు నాయకుల నుంచి సేకరించిన మొత్తంతో పాటు తన వంతుగా కలిసి మొత్తం రూ.60వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి భయ్య వెంకటయ్య, నాయకులు మేడ సైదులు, యేకుల యాకోబు, సుందరయ్య, యేకుల ప్రవీణ్, ఆనంద్, బల్లెం జనార్దన్, గండమల్ల యాదగిరి, నాగరాజు, ప్రవీణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలు



మిర్యాలగూడ టౌన్ : ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



దేవరకొండ : హనుమాన్ మహా ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



హాలియా : ఆలయంలో పూజలు చేస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి ఐదో వార్షికోత్సవంలో భాగంగా హనుమాన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో హిందూ ఏక్తా యాత్రను నిర్వహించారు. పరిసరాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు పట్టణంలో పంచాముఖాంజనేయస్వామి విగ్రహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన హనుమన్ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఖాదర్, అశోక్, హనుమాన్ ఉత్సవ సమితి నిర్వాహకులు ఉప్పల శ్రీను, విష్ణు, హరిరాజు, సాయితేజ, శివతేజ, మణి, వాసు, అరవిందు, మందడి లక్ష్మమ్మ, చిల్లంచర్ల అభి, ప్రితం రాజు తదితరులున్నారు.

హాలియా : పట్టణంలోని శ్రీపబ్బతి భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంత్యుత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పత్ర్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మురళి, అభ్రపూడి రమణశర్మ, పూజారి వెంకటాచార్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆలయ కోశాధికారి వెంకన్న, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండునాయక్, సర్దార్‌నాయక్, ఉపేందర్‌రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ : శ్రీ హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ మహా ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన మహా ర్యాలీ పట్టణంలోని పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో హనుమాన్ విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ ర్యాలీ అంగరంగ వైభవంగా సాగింది. ర్యాలీని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీలా రవికుమార్, లాలునాయక్, నేతాళ్ల వెంకటేష్, నక్క వెంకటేశ్‌యాదవ్, గాజుల మురళీ, వనం జగదీశ్, టీవీఎస్.రెడ్డి, బొడ్డు గోపాల్, గణేశ్, ఆదిత్య, పానుగంటి మల్లయ్య, వినయ్, హనుమాన్ శక్తి జాగరణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ హిల్‌కాలనీ కెనాల్స్ ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, రుత్విగ్వరణం, మహాన్యాసపారాయణం, ఏకాదశ మన్యుసూక్తవారాభిషేకం, వేదస్వస్తి, పంచామృతాలు, ఏకాదశ విశేష ద్రవ్యాలతో సంపూర్ణాభిషేకం వైభవంగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకను భక్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాలల్లో తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మిర్యాలగూడ టౌన్ : హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మన్నెం లింగారెడ్డి, న్యాయవాది ఏచూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

పట్టణంలోని హనుమాన్‌పేట సంతోష్‌నగర్ హనుమాన్ చౌరస్తా వద్ద హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గోనే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ చిత్రపటం వద్ద పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అరవింద్ రెడ్డి, నవీన్‌రెడ్డి, విష్ణు, మల్లిఖార్జున్, వినయ్, చందు, సాయి, నిహాల్, కిరణ్, సతీష్, అజయ్ తదితరులున్నారు.

అడవిదేవులపల్లి : హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీరామాంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకంగా పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ఉరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : హనుమాన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నిర్వాహకులు



జయంత్యుత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



అడవిదేవుపల్లిలో..

### బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేత జైవీర్‌రెడ్డి

హాలియా : పట్టణంలో చిట్టిప్రోలు కర్ణసాగర్ తండ్రి కృష్ణయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుందూరు జైవీర్‌రెడ్డి కృష్ణయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, గౌనీ రాజారమేష్ యాదవ్, రాజు, రంజిత్, హేమంత్, శ్రీనివాస్, రాంరెడ్డి, రాము ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అటవీశాఖ అధికారులు

దేవరకొండ : దేవరకొండ మండలంలో అటవీ జంతువులు సంచరిస్తున్నాయన్న నేపథ్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అటవీశాఖ అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఎస్ఓ రమేష్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి మండల పరిధిలోని కొమ్మేపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు గ్రామస్తులతో మాట్లాడి వారికి పలు సూచనలిచ్చారు. చిరుతపులి సంచరిస్తుందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి, కొండభీమనపల్లి, కొమ్మేపల్లి గ్రామాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసినట్లు తెలిపారు.అటవీ జంతువుల సంచారానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట బీట్ ఆఫీసర్ రవి, తదితరులున్నారు.

### 17నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో నేటి నుంచి ఈనెల 17వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలను నిర్వహించనున్నట్లు బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన సందర్భంగా ఈనెల 15, 16, 17 తేదీల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేద పండితుల మంత్రోచ్ఛరణ నడు (నాభిశిల) బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 17న పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

### బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము సాంబయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బీఆర్ఎస్ సభ్యత్వం కలిగినందున మంజూరైన బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సాంబయ్య కుటుంబ సభ్యులు కోమ్ము మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచులు రవీంద్రనాయక్, వీరయ్య, అంజయ్య, మురళి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

కనగల్ : మండల పరిధిలోని పర్వతగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కూసుకుంట్ల రాజారెడ్డి, చీదేటి వెంకట్‌రెడ్డి, నల్లబోతు శ్రీను, నెలగొందరాశి ముత్తయ్య, యాదగిరి, రవి, గణేశ్, పాల్గొన్నారు.

# జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

మిర్యాలగూడ అర్బన్ : జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు రక్త పరీక్షలతో పాటు వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ.మునీర్, వైద్యులు బాలాజీ నాయక్, జె.రాజు, తులసీరాం, టి.సతీష్, నాగు, వికాష్, మహాలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, పోగుల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్, రషీద్, శేఖర్, మహేష్, వాకర్స్ అసోషియేషన్ సభ్యులు గుడుపురి లక్ష్మణ్, మట్టారెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, సత్యనారయణ, కృష్ణకాంత్, నాటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బంగారు మైసమ్మ తల్లి జాతర

అడవిదేవులపల్లి : బంగారుమైసమ్మ తల్లి జాతర ఆదివారం అంగరంగం వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ జాతారలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, జెడ్పీటీసీ కుర్ర సేవానాయక్, సర్పంచ్ కుర్ర పకీరానాయక్‌లతో పాటు భక్తులు తరలివచ్చారు.



జాతరలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

### వృద్ధాశ్రమంలో మదర్స్ డే



వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న ఎస్‌వీటీ

దేవరకొండ : మదర్స్ డేను ఆదివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటి మాట్లాడుతూ అమ్మ ప్రేమ వెలకట్టలేనిదని, వృద్ధాశ్రమంలో ఉన్న మహిళలు అనాథలు కాదని ఆయన పేర్కొన్నారు. అనంతరం వారికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమామహేశ్వర్, రాపోలు నిరంజన్, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.